ప్రజాశక్తి

బుధవారం 3 ఏప్రిల్, 2024 5

శ్రీకాకుళం

కార్మికులు అప్రమత్తం

శ్రీకాకుళం అర్బన్ : వేసవి ఉష్ణోగ్రతలు సాధారణం కంటే ఎక్కువగా నమోదైన వడ గాల్పులు విచే అవకాశ ముందనే రాష్ట్ర ప్రకృతి, విపత్తుల నిర్వహణ సంస్థ ఇటీవల హెచ్చరించింది. ఈ నేపథ్యంలో పరిశ్రమల్లో పనిచేసే కార్మికులకు రక్షణకు తగు చర్యలు తీసుకోవాలని ఉప కార్మిక కమిషనర్ ఎస్.డి.వి.ప్రసాదరావు ఒక ప్రకటనలో సూచించారు. వివిధ పరిశ్రమలు, సంస్థలు, కర్మాగారాలు, వర్క్‌షాప్స్, ఇటుక బట్టీల్లో పనిచేసే కార్మికులపై ఎండ తీవ్రత ప్రతికూల ప్రభావం పడకుండా చూడాల్సిన భాద్యత యజమాన్యంపై ఉందన్నారు. కష్టతరమైన పనులు చేసే కార్మికులకు పని వేళలు రీ షెడ్యూలు చేయాలన్నారు. మధ్యాహ్నం 12 సాయంత్రం 4 గంటల వరకు కార్మికులను విరామం ఇవ్వాలన్నారు. ఎండ తీవ్రత తక్కువగా ఉన్న సమయంలోనే వారు పనులు చేసేలా చర్యలు చేపట్టాలన్నారు. పనిప్రదేశాల్లో నీడ ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. కార్మికులకు అవసరమైన చల్లని సురక్షితమైన తాగునీరు, అత్యవసరమైన ఔషధాలు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలన్నారు.

నాగభూషణరావు (శ్రీకాకుళం)

చక్రవర్తిరెడ్డి (ఇచ్ఛాపురం)

మజ్జి త్రినాథబాబు (పలాస)

వెంకటరావు (పాతపట్నం)

నరసింహమూర్తి (నరసన్నపేట)

అన్నాజీరావు (ఆమదాలవలస)

మల్లేశ్వరరావు (ఎచ్చెర్ల)

అంతా కొత్త వారే

- తొలిసారి ఎమ్మెల్యే అభ్యర్థులుగా ఏడుగురికి అవకాశం
- పెండింగ్‌లో టెక్కలి ఎమ్మెల్యే, శ్రీకాకుళం ఎంపీ స్థానం
- కాంగ్రెస్ మొదటి జాబితా విడుదల

ప్రజాశక్తి- శ్రీకాకుళం ప్రతినిధి, యంత్రాంగం

వచ్చే నెలలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరుపున అసెంబ్లీకి పోటీ చేయనున్న అభ్యర్థుల జాబితా మంగళవారం విడుదలైంది. జిల్లాలో ఎనిమిది నియోజకవర్గాలకు గాను ఏడు చోట్ల అభ్యర్థులను ఆ పార్టీ ఖరారు చేసింది. టెక్కలి ఎమ్మెల్యే, శ్రీకాకుళం ఎంపీ స్థానాలను పెండింగ్‌లో ఉంచింది. రెండు మూడు రోజుల్లో ఈ రెండింటికీ పేర్లను ప్రకటించొచ్చని డిసిసి వర్గాలు భావిస్తున్నాయి. కాంగ్రెస్ పార్టీ వెలువరించిన మొదటి జాబితాలో ఏడుగురూ కొత్తవారే కావడం గమనార్హం. తొలిసారి ఎమ్మెల్యే అభ్యర్థులుగా పోటీ చేసే అవకాశం కల్పించడంపై వారంతా ఆనంద పరవశులవుతున్నారు.

శ్రీకాకుళం నుంచి నాగభూషణరావు పోటీ

శ్రీకాకుళం నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పైడి నాగభూషణరావు పేరును అధిష్టానం ప్రకటించింది. పొందూరు మండలం కింతలికి చెందిన ఆయన వ్యాపరవేత్తగా ఉన్నారు. డిగ్రీ వరకు చదివారు. 1994లో కాంగ్రెస్ పార్టీ జిల్లా యూత్ కాంగ్రెస్ కార్యదర్శిగా ప చేశారు. 2002లో పొందూరు మండల కాంగ్రెస్ అధ్యక్షునిగా, 2016 నుంచి కాంగ్రెస్ పార్టీ అనుబంధ విభాగమైన సేవాదళ్ జిల్లా అధ్యక్షునిగా, ప్రధాన కార్యదర్శిగా 2022 వరకు కొనసాగారు.

ఇచ్ఛాపురానికి చక్రవర్తిరెడ్డి

ఇచ్ఛాపురం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా మండలంలో కేసుపురం గ్రామ ఎంపిటీసి మాసుపత్రి చక్రవర్తిరెడ్డి పేరు అధిష్టానం ఖరారు చేసింది. ఇటీవలే ఆయన వైసిపిని వీడి కాంగ్రెస్‌లో చేరారు. తొలుత కాంగ్రెస్ పార్టీ రాజకీయ జీవితం ప్రారంభించి తర్వాత వైసిపిలో చేరారు. ఇప్పుడు మళ్లీ కాంగ్రెస్‌లో చేరి టిక్కెట్ పొందారు.

పలాస అభ్యర్థిగా మజ్జి త్రినాథబాబు

పలాస నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా మందస గ్రామానికి చెందిన మజ్జి త్రినాథబాబును కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ప్రకటించింది. ఈయన మాజీ మంత్రి, ఉమ్మడి పిసిసి అధ్యక్షునిగా పని చేసిన మజ్జి తులసీదాస్ తనయుడు. తులసీదాస్ మరణాంతరం ఆయన వారసురాలిగా మజ్జి శారద కాంగ్రెస్ పార్టీలో డిసిసి అధ్యక్షులు, ఎమ్మెల్సీగా పనిచేశారు. ఇప్పుడు తులసీదాస్ చిన్న కుమారుడు మజ్జి త్రినాథబాబు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఆర్‌టిసిలో అధికారిగా పనిచేశారు. ఉద్యోగంలో విఆర్ఎస్ తీసుకుని 2021లో కాంగ్రెస్‌లో చేరారు.

పాతపట్నం బరిలో వెంకటరావు

పాతపట్నం నియోజకవర్గానికి కొప్పురౌతు వెంకటరావు పేరును కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఖరారు చేసింది. ఈయన మండలంలోని గురండికి చెందిన ఆయన ఇంటర్ వరకు చదివారు. భార్య సుమలత, కుమారుడు, కుమార్తె ఉన్నారు. 2019 ఎన్నికల్లో బిజెపి తరుపున పాతపట్నం నియోజకవర్గం నుంచి పోటీ చేశారు. గతంలో ఈయన బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శిగా, ముద్రా బ్యాంకు జిల్లా కన్వీనర్‌గా పనిచేశారు.

నరసన్నపేట నుంచి నరసింహమూర్తి

నరసన్నపేట నియోజకవర్గం నుంచి మంత్రి నరసింహమూర్తి పోటీ చేయనున్నారు. ఈయన తల్లిదండ్రులు అప్పలనరసమ్మ, అప్పలనరసయ్య స్వాతంత్ర్య సమర యోధులు. ఈయన1965లో కోటబొమ్మాళి మండలం తిలారులో జన్మించారు, నరసన్నపేటలో నివాసం ఉంటున్నారు. ఆంధ్రా యూనివర్సిటీలో డిగ్రీ పూర్తి చేశారు. మొదటి నుంచీ కాంగ్రెస్ పార్టీలోనే ఉన్నారు. వాల్తేరు డివిజన్ రైల్వే వినియోగదారులు కమిటీ సభ్యులు, జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి, యువజన కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి, కోటబొమ్మాళి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా పలు పదవులు నిర్వహించారు.

ఆమదాలవలసలో అన్నాజీరావుకి అవకాశం

ఆమదాలవలస అభ్యర్థిగా సనపల అన్నాజీరావుకు కాంగ్రెస్ అధిష్టానం అవకాశం కల్పించింది. తొలుత మండలంలోని కట్యాచార్యులపేట పిఎసిఎస్ అధ్యక్షులుగా పని చేశారు. కాంగ్రెస్ పార్టీలో వివిధ హోదాల్లో పనిచేశారు. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా, అనకాపల్లి పార్లమెంట్ నియోజకవర్గం కో-ఆర్డినేటర్‌గా బాధ్యతలను చూస్తున్నారు. ఈయన భార్య సుజాత, కుమారుడు రాకేష్, కుమార్తె అలేఖ్యతో పాటు అల్లుడు అనిల్ కుమార్ ఉన్నారు.

ఎచ్చెర్ల నుంచి మల్లేశ్వరరావు

ఎచ్చెర్ల నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ తరుపున కరిమజ్జి మల్లేశ్వరరావు పోటీ చేయనున్నారు. నగరపుపాళెంలో 1962లో జన్మించారు. భార్య అనసూయమ్మతో ముగ్గురు కుమారులు, కుమార్తె ఉన్నారు. కాంగ్రెస్ పార్టీలో వివిధ హోదాల్లో పనిచేశారు. తర్వాత కాంగ్రెస్‌కు రాజీనామా చేసి బిజెపి, ప్రజారాజ్యం, టిడిపి, వైసిపి, జనసేన పార్టీల్లో పనిచేశారు. పిసిసి అధ్యక్షులుగా వై.ఎస్.షర్మిల బాధ్యతలు చేపట్టి జిల్లా పర్యటనకు వచ్చినప్పుడు మళ్లీ కాంగ్రెస్ పార్టీలో చేరారు.

టెక్కలి పెండింగ్ వెనుక...

జిల్లాలో ఏడు స్థానాలకు అభ్యర్థులను ప్రకటించి టెక్కలి స్థానాన్ని పెండింగ్‌లో ఉంచడం చర్చనీయాంశంగా మారింది. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా సంతబొమ్మాళి మండలం కోటపాడుకు చెందిన కోత మధుసూదనరావు పేరు దాదాపుగా ఖరారవుతుందని అంతా భావించారు. కేంద్ర మాజీ మంత్రి కిల్లి కృపారాణి పార్టీలో చేరే అవకాశం ఉండటంతో ఈ స్థానాన్ని పెండింగ్‌లో ఉంచినట్లు చర్చ నడుస్తోంది. టెక్కలి ఎమ్మెల్యే స్థానానికి కృపారాణి పోటీ చేస్తారా? లేక అతని పెద్ద కుమారుడు కిల్లి విక్రాంత్‌ను రంగంలోకి దించుతారా? అనేది చూడాల్సి ఉంది. అయితే కిల్లి కృపారాణి ఎంపీగా పోటీ చేయాలనే ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. రెండు మూడు రోజుల్లో ఈ అంశం ఒక కొలిక్కి రావొచ్చని కాంగ్రెస్ పార్టీ వర్గాలు అనుకుంటున్నాయి.

పరిశీలిస్తున్న జిల్లా ఎన్నికల అధికారి మనజీర్ జిలానీ సమూన్

కౌంటింగ్ కేంద్రాలు పరిశీలన

ప్రజాశక్తి- ఎచ్చెర్ల

సాధారణ ఎన్నికలు 2024కు ఎచ్చెర్ల మండలంలోని శివాని ఇంజినీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేస్తున్న కౌంటింగ్ కేంద్రం, స్ట్రాంగ్ రూమ్‌లను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మనజీర్ జిలానీ సమూన్, ఎస్‌పి జి.ఆర్.రాధిక మంగళవారం పరిశీలించారు. ఇవిఎంలు, ఇతర అనుబంధ యూనిట్లు భద్రపరిచే స్ట్రాంగ్ రూమ్ వద్ద కట్టుదిట్టమైన భద్రతతో పాటు, 24 గంటలు కాస్టింగ్ జరిగేలా సిసి కెమెరాలు కూడా ఏర్పాటు చేసి రక్షణ చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా కలెక్టర్ ఆదేశించారు. ముందుస్తు ఏర్పాట్లపై సంతృప్తి వ్యక్తం చేశారు. సులువుగా వాహనాలు చేరుకునేలా నిర్మిస్తున్న రహదారి పనులను స్వయంగా పరిశీలించారు. జిల్లాలోని ఎనిమిది అసెంబ్లీ నియోజకవర్గాల నుంచి ఓటింగ్ ప్రక్రియ పూర్తయిన తరువాత కట్టుదిట్టమైన భద్రత మధ్య శివాని కళాశాలలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్‌లకు తీసుకొని వస్తారని, రిసెప్షన్ కేంద్రం వద్ద ఇవిఎంలను స్వీకరించి, ఒక నిర్ధిష్టమైన రూట్‌లో ఆయా నియోజకవర్గాలకు కేటాయించిన స్ట్రాంగ్ రూమ్‌లకు తరలించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. అసెంబ్లీ, పార్లమెంట్ నియోజకవర్గాల వారీగా బ్యాలెట్ యూనిట్లను రిసెప్షన్ కేంద్రం నుంచి స్ట్రాంగ్ రూమ్ వరకు తీసుకొచ్చే సిబ్బందికి ప్రత్యేక డ్రెస్ కలర్ కోడ్ ఇవ్వాలని సూచించారు. ఎస్‌పి పోలీసు బందోబస్తు పరంగా అన్ని విధాల భద్రతా చర్యలు తీసుకోవడం, కౌంటింగ్ కేంద్రానికి వచ్చే వాహనాలకు ఎలాంటి ట్రాఫిక్ లేకుండా, సులువుగా చేరుకునేలా జిల్లా ఎన్నికల అధికారితో సమన్వయం చేసుకోవడం లాంటి అంశాలపై వివరించారు. కార్యక్రమంలో జెసి ఎం.నవీన్, జిల్లా రెవెన్యూ అధికారి ఎం.గణపతిరావు, శ్రీకాకుళం ఆర్‌డిఒ సిహెచ్.రంగయ్య, ఆర్‌అండ్‌బి ఎస్ఇ జాన్‌సుధాకర్, రెవెన్యూ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

కెజిబివి సందర్శన

ప్రజాశక్తి- పొందూరు

రాష్ట్రంలో కెజిబివి పాఠశాలల్లో బాలికల్లో విద్యా సామర్థ్యాలను పెంపుదలకు కృషి చేస్తున్నట్లు కెజిబివి రాష్ట్ర డిప్యూటీ డైరెక్టర్ ఎస్.డి.వి. రమణ అన్నారు. మండలంలోని లోలుగు వద్ద ఉన్న కెజిబివి పాఠశాలను మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా మెనూ సక్రమంగా అమలు చేయాలని సిబ్బందికి సూచించారు. అనంతరం సిబ్బందితో సమావేశం నిర్వహించారు. వచ్చే విద్యా సంవత్సరంలో పదో తరగతి, ఇంటర్మీడియట్‌ల్లో మంచి ఫలితాలను సాధించేందుకు కృషి చేయాలన్నారు. అందుకు ఇప్పటి నుంచే తగిన ప్రణాళికలను సక్రమంగా అమలు చేయాలని ఆదేశించారు. ఈయన వెంట జిసిడిఒ ఎస్.నీరజ, ప్రిన్సిపాల్ రేజేటి సౌమ్య, సిబ్బంది ఉన్నారు.

సిబ్బందితో మాట్లాడుతున్న రాష్ట్ర డిప్యూటీ డైరెక్టర్ రమణ

రాష్ట్ర ఖజానా ఖాళీ

టిడిపి జిల్లా అధ్యక్షులు కూన రవికుమార్

ప్రజాశక్తి- ఆమదాలవలస

రవికుమార్

ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్‌రెడ్డి అవినీతి పాలనకు రాష్ట్ర ఖజానా ఖాళీ అయ్యిందని టిడిపి జిల్లా అధ్యక్షులు కూన రవికుమార్ అన్నారు. పట్టణంలోని టిడిపి కార్యాలయంలో మంగళవారం విలేకరులతో మాట్లాడారు. అవ్వతాతలంటూ నాటకాలు ఆడిన సిఎం జగన్ ఏప్రిల్ నెల పింఛను డబ్బును తన అవినీతి కమీషన్ల కోసం రూ.13 వేలు కోట్లు చెల్లించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు.

రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.ఎస్.జవహర్‌రెడ్డి ప్రభుత్వ విధులు నిర్వహించకుండా వైసిపి ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు చేపడితే బాగుంటుందని రవికుమార్ వంగ్యంగా మాట్లాడారు. కేంద్ర ఎన్నికల సంఘం వాలంటీర్ల ద్వారా సంక్షేమ పథకాల నగదు పంపిణీ చేయకుండా మిగిలిన సచివాలయ ఉద్యోగులతో నిర్ణీత సమయాలలో ఎప్పటి లాగానే పంపిణీ చేయాలని ఆదేశించారని అన్నారు. దానిని సిఎం నుంచి క్షేత్రస్థాయి వైసిపి నాయకుల వరకు వక్రీకరించి ప్రతిపక్షాలపై బురద చల్లడం సిగ్గుచేటన్నారు. రాష్ట్ర చరిత్రలో ఏనాడూ ఖజానాకు ఇంతటి దౌర్భాగ్య పరిస్థితి ఏర్పడలేదని వ్యాఖ్యానించారు.

ఉపాధ్యాయుడు సస్పెన్షన్

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఉపాధ్యాయుని సస్పెండ్ చేశామని డిఇఒ వెంకటేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. శ్రీకాకుళం నగరంలోని తుమ్మావీధి ఎలిమెంటరీ స్కూల్‌లో ఉపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్న పి.సత్యనారాయణ మార్చి 17న తోలాపిలో రాజకీయ పార్టీల ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నట్లు పేపర్‌లో వచ్చిందన్నారు. దీనిపై విచారణ చేపట్టిన ఎంఇఒ ధ్రువీకరించడంతో ఎన్నికల నియమావళిని ఉల్లంఘించినట్లు స్పష్టమైందన్నారు. దీంతో సత్యనారాయణను సస్పెండ్ చేసినట్లు తెలిపారు.

ఎలుగు బోనులో చిక్కగానే చేరిన స్థానికులు (ఇన్‌సెట్‌లో) బోనులో బందీగా ఉన్న ఎలుగు

'ఎలుగు' బందీ

ఊపిరి పీల్చుకున్న గ్రామస్తులు

ప్రజాశక్తి- వజ్రపుకొత్తూరు

అటవీశాఖ అధికారులు చేపట్టిన ఆపరేషన్ ఎలుగు బంధి విజయవంతమైంది. 50 మంది రెస్క్యూ బృందం 12 గంటలు పాటు శ్రమించారు. స్థానికులు, పోలీసులు, అటవీశాఖ అధికారులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నారు. సోమవారం రాత్రి రెండున్నర గంటల సమయంలో మండలంలోని మెట్టూరులో ఎలుగు ప్రవేశించి ఓ పాడుబడిన ఇంట్లోకి చొరబడింది. దీనిని గ్రామానికి చెందిన కొమర దమయంతి, గండుపల్లి మోహన్ చూశారు. ఆ సమయంలో కుక్కలు బిగ్గరగా అరవడంతో పక్కింట్లో ఉన్న తాను మేల్కొని బయటకి వచ్చి చూడగా... ఎలుగు పాడుబడిన ఇంట్లోకి ప్రవేశించిందని దమయంతి తెలిపారు. ఈ విషయం ఉదయం ఐదు గంటలకు గ్రామస్తులకు తెలియజేశారు. వెంటనే గ్రామ పెద్దలు ఫారెస్టు అధికారులకు సమాచారం అందించారు. సమాచారం అందిన అర గంటలో ఫారెస్టు అధికారులు ఎలుగు ఉండే స్థలానికి చేరుకున్నారు. మరో అరగంట తరువాత స్థానిక పోలీసులు అక్కడికి చేరుకున్నారు. గ్రామస్తులు, అటవీ శాఖ, పోలీసులు పాడుబడిన ఇంట్లో ఎలుగు ఉన్నదని నిర్ధారించుకున్నారు. ఎలుగు బయటకు రాకుండా ఇంటి ప్రవేశ ద్వారం వద్ద ఇనుప చట్రాలను అడ్డుగా ఉంచారు. ఇంటిముందు రాకపోకలు నిషేధించి రోడ్డుకు అడ్డంగా పెద్ద వలలను ఏర్పాటు చేశారు. ఉదయం 11.30 గంటలకు జిల్లా అటవీ శాఖ అధికారి నిషాకుమారి అక్కడకు చేరుకున్నారు. ఆమె అధికారులను సమన్వయం చేస్తూ పలు సూచనలు చేశారు. అనంతరం విశాఖపట్నం జూ నుంచి వన్యప్రాణులను మత్తు ఇచ్చే వైద్యులు పురుషోత్తంతో పాటు జూ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకున్నారు. జిల్లా అటవీశాఖ అధికారి నేతృత్వంలో రెస్క్యూ బృందం మధ్యాహ్నం 2 గంటలకు ఎలుగును బంధించడానికి ముమ్మర ప్రయత్నాలు ప్రారంభించింది. టార్చిలైట్లతో ఇంట్లోకి వెళ్లి ఎలుగు పరిస్థితిని సిబ్బంది దూరం నుంచి గమనించే ప్రయత్నం చేశారు. తేనె కలిపిన జీడి పళ్లను ఇంట్లోపల పెట్టారు. అయినా ఎలుగు స్పందించలేదు. తరువాత విశాఖపట్నం నుంచి తీసుకొచ్చిన బోనును లోపలపెట్టి అందులో జీడి పళ్లు పెట్టారు. అప్పటకీ ఎలుగు స్పందింలేదు. అనంతరం పెద్ద కర్రలను తీసుకొచ్చి బోను మధ్య గుండా ఎలుగు దగ్గరకు పోనిచ్చారు. అయినా ఎలుగు కదలకలేదు. కొండపల్లి యువకులు సాయంతో ఇంటిపై భాగంలోని రేకులపై రాళ్లతో, కర్రలతో బాదుతూ పెద్ద శబ్ధం చేశారు. దీంతో ఎలుగు భయపడి ఒక్కసారిగా బోనులోకి వచ్చి పడింది. దీంతో నాలుగు గంటల 15 నిముషాలకు ఆపరేషన్ పూర్తయ్యింది. అనంతరం వ్యాన్‌పై విశాఖపట్నం జూకు తరలించారు. కార్యక్రమంలో ఫారెస్టు రేంజ్ మురళీకృష్ణంనాయుడు, ఎస్ఐ రామారావు, అటవీశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

చంద్రబాబు వల్లే పింఛన్ల పంపిణీలో జాప్యం

రెవెన్యూ మంత్రి ప్రసాదరావు

మాట్లాడుతున్న మంత్రి ప్రసాదరావు

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

మాజీ సిఎం చంద్రబాబు నాయుడు వల్లే సామాజిక పింఛన్ల పంపిణీలో జాప్యం ఏర్పడిందని రెవెన్యూ మంత్రి ధర్మాన ప్రసాదరావు ఆరోపించారు. కేంద్ర ఎన్నికల కమిషన్ జోక్యంతో పింఛన్ల పంపిణీ వాలంటీర్లు చేయకూడదని నిబంధన విధించారని పేర్కొన్నారు. నగరంలోని ఓ హోటల్లో మంగళవారం నగర వాసులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చంద్రబాబుకు అధికారం వస్తే ఈ ప్రభుత్వ పథకాలను ఆపేస్తారని చెప్పారని అన్నారు. తన స్వార్థం కోసం ప్రజా ప్రయోజనాలను పట్టించుకోరన్నారు. గతంలో చంద్రబాబు అధికారంలో ఉన్నప్పుడు దోచుకోవడం తప్ప మరే ఆలోచన చేయలేదన్నారు. గడిచిన ఐదేళ్లు రాష్ట్ర వ్యాప్తంగా 70 లక్షల మందికి పింఛన్లు పంపిణీ చేశామని చెప్పారు. ఒకటి ఉదయమే నిబద్ధతతో కూడిన వాలంటీర్లు ఇంటింటికీ చేరుకుని లబ్ధిదారులకు పింఛన్లు అందించేవారని అన్నారు. చంద్రబాబు ఫింఛన్ల పంపిణీలో వాలంటీర్లను భాగం చేయొద్దని ఎన్నికల కమిషన్ దృష్టికి తీసుకెళ్లడంతో ఈ నెల కానీ, ఈ నెల 1న పింఛన్లు అందలేదని అన్నారు. దీంతో లబ్ధిదారులు పింఛన్ల కోసం నిరీక్షించాల్సి వస్తోందన్నారు. సమావేశంలో కుప్పిలి సూర్యారావు, శ్రీనివాస్, రాజు, అరుణ, విజయబాబు, కె.అప్పారావు, నర్సింహులు, చిట్టివలస గణేష్, రౌతు శంకరరావు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ మనజీర్ జిలానీ సమూన్

ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

కలెక్టర్ మనజీర్ జిలానీ సమూన్

ప్రజాశక్తి- ఎచ్చెర్ల

విద్యతో ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చని కలెక్టర్ మనజీర్ జిలానీ సమూన్ అన్నారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ మనజీర్ జిలానీ సమూన్ అన్నారు. పర్యటనలో భాగంగా రాజీవ్ గాంధీ యూనివర్సిటీని మంగళవారం సందర్శించారు. తరగతి గదిలో విద్యార్థినీ, విద్యార్థులతో మాట్లాడుతూ చిన్నప్పటి నుంచే కష్టపడి చదివి ఉన్నతా శిఖరాలు అధిరోహించవచ్చునన్నారు. సివిల్ సర్వీసెస్, జడ్జీలు మంచి ఇంజినీర్లుగా మన ప్రాంతానికి మంచి పేరు తీసుకుని రావాలని అన్నారు. కార్యక్రమంలో ఎస్‌పి జి.ఆర్.రాధిక, జెసి ఎం.నవీన్, రాజీవ్ గాంధీ యూనివర్సిటీ డైరెక్టర్ ప్రొఫెసర్ బాలాజీ, పరిపాలన అధికారి ముని రామకృష్ణ పాల్గొన్నారు.

పోస్టల్ సూపరింటెండెంట్‌గా హరిబాబు

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

హరిబాబు

జిల్లా పోస్టల్ సూపరింటెండెంట్‌గా వండాన హరిబాబు నియమితులయ్యారు. ఈ మేరకు తపాలాశాఖ కార్యాలయంలో మంగళవారం బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తపాలా శాఖ ద్వారా ప్రజలకు మరిన్ని మెరుగైన సేవలు అందిస్తామని తెలిపారు. ప్రధానంగా వివిధ రకాల పొదుపు పథకాలతో పాటు, తపాలా బీమా, ఇండియా పోస్ట్‌పేమెంట్స్ బ్యాంకు సేవలను విస్తృత పరుస్తామన్నారు. తపాలా శాఖ సేవలను ప్రజలు సద్వినియోగపర్చుకోవాలని సూచించారు.

ఓటు మనందరి హక్కు

కోటబొమ్మాళి : ర్యాలీ నిర్వహిస్తున్న అధికారులు

ప్రజాశక్తి- మెళియాపుట్టి

రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ప్రతిఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని రిటర్నింగ్ అధికారి ఎం.అప్పారావు పిలుపునిచ్చారు. స్వీప్ అవగాహనలో భాగంగా తహశీల్దార్ కార్యాలయం నుంచి స్థానిక మూడు రోడ్ల కూడలి వరకు మంగళవారం బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల వద్ద బిఎల్‌ఒలు ఉంటారని, ప్రజలు తమ ఓటును పరిశీలించుకోవచ్చునని తెలిపారు. ఓటర్లు ఓటింగ్‌లో ఎక్కువగా పాల్గొని ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో తహశీల్దార్ జానకమ్మ, ఆర్‌ఐ వైకుంఠరావు, కృష్ణారావు, అన్నాజీరావు, రమణ, హిమగిరి పాల్గొన్నారు.

నందిగాం: ఓటు మన అందరి హక్కు అని, దీనిని అర్హులైన ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని ఎపిఎం జాంబవతి అన్నారు. ఈ మేరకు మండలంలోని పెద్దతామరపల్లిలో ఓటు హక్కుపై మంగళవారం అవగాహనా ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సిఎఫ్ సుహాసిని, గ్రామైక్య సంఘం సభ్యులు, సిఎఫ్‌లు, సిసిలు పాల్గొన్నారు.

కోటబొమ్మాళి: పోలింగ్ రోజున ఓటర్లు పొల్గొని తన ఓటు హక్కును వినియోగించుకోవాలని వాహనదారులకు, వ్యాపారులకు తహశీల్దార్ లచ్చపాత్రో సూచించారు. కోటబొమ్మాళి నుంచి కొత్తపేట వరకు ప్రభుత్వ అధికారులతో ర్యాలీ నిర్వహించి ఓటు హక్కుపై అవగాహన కల్పించారు. దూరంగా ఉన్న బంధువులకు, స్నేహితులకు పోలింగ్ తేదీ సమాచారం తెలియజేసి వంద శాతం పోలింగ్ పెంచాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఎంపిడిఒ ఎచ్చెర్ల పద్మజ, సిఎస్‌డిటి రాము పాల్గొన్నారు.

14 లోగా ఓటు హక్కు నమోదుకు అవకాశం

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

ఏప్రిల్ ఒకటి నాటికి 18 ఏళ్లు నిండిన వారంతా ఓటు హక్కు వినియోగించుకునేందుకు అర్హులే. వారికి ఈ నెల 14లోగా దరఖాస్తు చేసుకునేందుకు ఎన్నికల సంఘం చివరి అవకాశం ఇచ్చింది. మే 13న జరిగే సార్వత్రిక ఎన్నికల ఓటింగ్‌లో పాల్గొనేందుకు యువతకు ఇదొక సువర్ణావకాశం. ఆ తర్వాత దరఖాస్తు చేసినా మరో అయిదేళ్లకు గాని ఓటు వేసే అవకాశం రాదు. గడువులోగా వచ్చిన దరఖాస్తులను అధికారులు పది రోజుల్లో పరిశీలించి అర్హుల పేర్లు ఓటర్ల జాబితాలో చేరుస్తారు. ఆ తర్వాత అందిన వాటిని ఎన్ని కల అనంతరమే పరిశీలిస్తారు. ఎన్నికల షెడ్యూల్ విడుదలైనందున వీరికి ఆన్‌లైన్ ద్వారా ఓటు నమోదుకు, చిరునామా మార్పునకు అవకాశం కల్పించారు. 18 ఏళ్లు నిండిన వారు ఓటరు హెల్ప్ లైన్ యాప్,

https://voters.eci.gov.in, https://ceoandhra.nic.in వెబ్‌సైట్ ద్వారా ఫారమ్-6లో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. కొత్త ఓటర్ల వివరాలను అనుబంధ జాబితాలో చేరుస్తారు. మృతులు, వలసలు, బదిలీ ఓటర్ల వివరాలను ఎఎస్‌డి జాబితాలో పొందుపర్చి ఆయా పోలింగ్ కేంద్రాల ప్రిసైడింగ్ అధికారులకు అందజేస్తారు. ఇప్పటికే దరఖాస్తు చేసుకున్న అర్హులందరికీ పోస్టల్ ద్వారా ఓటరు గుర్తింపు కార్డులు పంపించారు. ఓటర్ల జాబితాలో పేర్లు ఉన్నది లేనిది ముందే తెలుసుకోవాలి. ఓటర్ల జాబితాతో పాటు ఓటు ఎక్కడుందో అన్న సందేహాలున్నాయి. తమ ఓటు ఎక్కడుందో తెలుసుకునేందుకు ఎన్నో మార్గాలను ఎన్నికల సంఘం అందుబాటులో ఉంచింది. ఎన్నికల సంఘం ప్రకటించిన ఓటర్ల జాబితాల్లో తమ పేరు ఉందో లేదో ఆన్‌లైన్‌లో తెలుసుకోవచ్చు. బిఎల్‌ఒ వద్ద ఉన్న జాబితాల్లో సైతం తనిఖీ చేసుకునే వీలుంది. కలెక్టరేట్లోని కాల్ సెంటర్‌ను సంప్రదించి ఓటు వివరాలు తెలుసుకునే అవకాశం ఉంది. ఈ అవకాశాలను ఓటర్లు వినియోగించుకుని ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని జిల్లా యంత్రాంగం విస్తృత ప్రచారం నిర్వహిస్తోంది. అర్హులందరూ ఓటు హక్కు పొందడమే కాకుండా, ఈ ఎన్నికల్లో తమ ఓటు హక్కు తప్ప నిసరిగా వినియోగించుకునేలా చర్యలు చేపడుతున్నారు.

వాలంటీర్లపై ఫిర్యాదు

మెళియాపుట్టి : మండలంలోని గొప్పలికి చెందిన ఇద్దరు వాలంటీర్లు వైసిపి తరపున ప్రచారంలో పాల్గొంటున్నారని టిడిపి నాయకులు తెలిపారు. ఈ మేరకు ఎంపిడిఒ భాస్కరరావును మంగళవారం కలిసి వినతిపత్రం అందజేశారు. గొప్పిలిలో ఎమ్మెల్యే అభ్యర్థి రెడ్డి శాంతి తనయుడు రెడ్డి శ్రావణ్‌తో కలిసి ఎన్నికల ప్రచారం లో పాల్గొన్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ విషయమై ఎంపిడిఒ స్పందించి విచారణ చేపడతామని తెలిపారు. కాగా, ఇటీవల మెళియాపుట్టికి చెందిన వాలంటీర్ ఎన్నికల ప్రచారంలో పాల్గొనడంతో ఆయనను తొలగించిన విషయం విదితమే.


ఫిర్యాదు చేస్తున్న టిడిపి నాయకులు

పార్టీలో చేరిన వారికి కండువాలు వేస్తున్న మంత్రి అప్పలరాజు

వైసిపిలో పలువురు చేరిక

పలాస: పలాస మంత్రి కార్యాలయంలో మంగళవారం పశుసంవర్ధక శాఖ మంత్రి సీదిరి అప్పలరాజు సమక్షంలో మందస మండలం సాబకోట నుంచి 30 మంది యువకులు వైసిపిలో చేరారు. వారికి మంత్రి అప్పలరాజు వైసిపి కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో మద్దిలి రామారావు, నాగకృష్ణ, నవీన్, మహేష్, బుద్ధ బైరీ తదితరులున్నారు. కార్యక్రమంలో బృందావన్ క్లస్టర్ ఇన్‌ఛార్జి ఎస్ డొంబురు, నీలకంఠం, గిరిజన విభాగం నాయకులు, త్రినాథ్, శివాజి, తిరుపతి, కోదండరావు పాల్గొన్నారు.

'జెమ్స్'కు అరుదైన గుర్తింపు

ప్రజాశక్తి- శ్రీకాకుళం రూరల్

గుర్తింపు పత్రాన్ని స్వీకరిస్తున్న భాస్కరరావు

శ్రీకాకుళం జిల్లాకే తలమానికంగా ఉన్న రాగోలులోని జెమ్స్ కళాశాలకు అరుదైన గుర్తింపు లభించింది. శస్త్ర చికిత్స వైద్య కళాశాలల్లో రెండు శతాబ్దాల చరిత్ర కలిగి, ప్రపంచంలోనే పేరొందిన లండన్‌లోని రాయల్ కాలేజ్ ఆఫ్ సర్జన్స్ ఆఫ్ ఇంగ్లాండ్ కళాశాల నుంచి అక్రిడిటేషన్ లభించింది. వైద్య రంగంలోనే విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చిన జెమ్స్ కళాశాల భారత దేశంలో ఈ గుర్తింపు పొందిన తొలి కళాశాలగా జెమ్స్ నిలిచింది. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని జెమ్స్ యాజమాన్యాన్ని అంకాలజిస్ట్, పద్మశ్రీ డాక్టర్ రఘురాం అభినందించారు. ఈ సందర్భంగా కళాశాల చీఫ్ మెంటార్ డాక్టర్ బొల్లినేని భాస్కరరావు మాట్లాడుతూ తమ కళాశాలకు ఈ గుర్తింపు రావడం గర్వకారణమన్నారు. గతేడాది రాయల్ కాలేజీ ఆఫ్ సర్జన్స్ బృందం తమ కళాశాలను సందర్శించి, ఇక్కడ బోధన, వైద్య అభ్యసనా పద్ధతులు, సదుపాయాలు, ఆపరేషన్ థియేటర్లు తదితరాలు పరిశీలించి తమకు ఈ గుర్తింపును ఇచ్చారని తెలిపారు. కార్యక్రమంలో జెమ్స్ సిఇఒ బొల్లినేని అద్విక్, సిఎఒ ఎస్.రామ్మోహన్, ప్రిన్సిపాల్ డాక్టర్ లక్ష్మీలలిత, మెడికల్ సూపరింటెండెంట్లు డాక్టర్ అశోక్‌రెడ్డి, డాక్టర్ శ్రీనివాసులు, జనరల్ మెడిసిన్ డిపార్ట్‌మెంట్ హెడ్ డాక్టర్ కనుగుల సుధీర్ పాల్గొన్నారు.

సెంట్రల్ బ్యాంకు పిఒగా సాయికుమార్

ప్రజాశక్తి- పొందూరు

వెంకట సాయికుమార్

మండలం తాడివలసకు చెందిన తమ్మినైన వెంకట సాయికుమార్ సెంట్రల్ బ్యాంక్ పిఒ ఉద్యోగానికి సోమవారం ప్రకటించిన ఫలితాల్లో ఎంపికయ్యాడు. బిఎంసి అగ్రికల్చర్(హానర్స్) పూర్తి చేసిన సాయికుమార్ ఈ పరీక్షలో మంచి ప్రతిభ కనపర్చాడు. సాయి కుమార్ తండ్రి టి.జగన్నాధరావు పొందూరు కోర్టు ఉద్యోగికాగా, తల్లి తమ్మినేని మనెమ్మ తాడివలస సర్పంచ్‌గా ఉన్నారు. పిఒగా ఎంపికైన యువకునికి గ్రామస్తులు, కుటుంబ సభ్యులు అభినందనలు తెలిపారు.

పార్టీలో చేరిన వారితో గౌతు శిరీష

టిడిపిలో పలువురు చేరిక

పలాస : గిరిజనులు తామ సమస్యలను చెప్పుకొనేందుకు ఐటిడిఎ లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారని, అధికారంలోకి వచ్చిన వెంటనే ఐటిడిఎ ఏర్పాటుకు కృషి చేస్తానని టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతు శిరీష హామీ ఇచ్చారు. మండలంలోని పలాస టిడిపి కార్యాలయంలో మంగళవారం మందస మండలం కొండలోగాం, గోపుటూరు, రామరాయి, కోయ్యఢూరు, సాబకోట పంచాయతీ బుడంబో, బిత్రబంద, మాణిక్యపట్టణం గ్రామాలకు చెందిన వైసిపి టిడిపిలోకి చేశారు. వీరికి టిడిపి కండు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో దుంపల జగన్నాథం, దుర్యోధన, శాంతారావు, పాపారావు, ఆనందరావు, కిరణ్, అభి, గాంధీ తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో మందస నాయకులు సవర లాక్యా, భావన దుర్యోధన, లబ్బ రుద్రయ్య, తమిరి భాస్కరరావు, రట్టి లింగరాజు, శేఖర్, ఉమా, ఈశ్వరరావు, పండా, చిరంజీవి, బోగి రాజు నాగేందర పాల్గొన్నారు.

రేపట్నుంచి అంగన్వాడీల కేంద్రాలకు ఒంటిపూట

శ్రీకాకుళం : వేసవి నేపథ్యంలో జిల్లాలో 16 ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో 3,358 కేంద్రాలను ఈ నెల 4 నుంచి వచ్చే నెల 31 వరకు ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఒంటిపూట నిర్వహించనున్నారు. కార్యకర్తలు నాలుగు గంటల వరకు కేంద్రాల్లో విధులు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొంది. కార్యకర్తలకు, సహాయకులకు మేలో రెండు విడతల్లో సెలవులు మంజూరు చేయనున్నారు.

మాట్లాడుతున్న ఎన్నికల రిటర్నింగ్ అధికారి సుదర్శన్‌దొర

ప్రచారానికి అనుమతులు తప్పనిసరి

ఇచ్ఛాపురం: ఎన్నికల నిబంధనల ప్రకారం రాజకీయ పార్టీలు ఎన్నికలు ప్రచారానికి ముందస్తుగా అనుమతి తప్పనసరిగా తీసుకోవాలని ఎన్నికల రిటర్నింగ్ అధికారి సుదర్శన్‌దొర సూచించారు. స్థానిక రెవెన్యూ కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఎన్నికల కోడ్ పొలిటికల్ పార్టీలతో మోడల్ కోడ్, ఇంటింటి ప్రచారాలు, ర్యాలీ, సభలపై అనుమతులు తీసుకోవాలన్నారు. ఈ నిబంధనల ఉల్లగించి సమావేశాలు, ప్రచారాలు, ర్యాలీలు నిర్వహిస్తే చర్యలు తీసుకుంటామని తెలిపారు. సమావేశంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

క్యాంపస్ ఇంటర్వ్యూలో 14 మంది ఎంపిక

శ్రీకాకుళం అర్బన్: నగరంలోని కాకినాడ శ్రీఆదిత్య డిగ్రీ కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు మంగళవారం క్యాంపస్ ఇంటర్వ్యూలు నిర్వహించామని ప్రిన్సిపాల్ ఎన్.వి.గోపాలరావు తెలిపారు. హెటిరో డ్రగ్స్ నుంచి 14 మందిని ఉద్యోగ నియామకాలకు ఎంపిక చేశారని అన్నారు. ఈ ఇంటర్వ్యూలకు వివిధ కళాశాల నుంచి 300 మంది విద్యార్థులు హాజరైనట్టు తెలిపారు. కళాశాల అకడెమిక్ డైరెక్టర్ బి.వి.ఎల్.నాయుడు మాట్లాడుతూ హెటిరో డ్రగ్స్ క్యాంపస్ ఇంటర్వ్యూలో ఎంపికైన విద్యార్థులకు రూ.2.74 లక్షల వార్షిక వేతనం లభిస్తుందని తెలిపారు. ఎంపికైన విద్యార్థులను చైర్మన్ ఎన్.శేషారెడ్డి, సెక్రెటరీ సుగుణరెడ్డి, డైరెక్టర్ బి.ఎస్.చక్రవర్తి, కళాశాల ప్రిన్సిపాల్ అభినందించారు.

టిడిపి కార్యాలయం ప్రారంభం

శ్రీకాకుళం రూరల్: శ్రీకాకుళం నియోజకవర్గ టిడిపి ఎన్నికల కార్యాలయాన్ని నగరంలోని విశాఖ-ఎ కాలనీలో మంగళవారం ప్రారంభించారు. బిజెపి నాయకులు పైడి వేణుగోపాలం, జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి కోరాడ సర్వేశ్వరరావుతో కలిసి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి గొండు శంకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో గడచిన ఐదేళ్ల వైసిపి పాలనలో అభివృద్ధిలో 30 ఏళ్లు వెనుకబడిందన్నారు. అనంతరం వైసిపిని వీడి టిడిపిలోకి చేరిన మున్సిపల్ మాజీ కౌన్సెలర్ పుట్ట వెంకటేశ్వరరావు, పలువురు మత్స్యకార నాయకులకు టిడిపి కండువా వేసి స్వాగతం పలికారు.

పింఛన్లు పంపిణీ చేయాలి

శ్రీకాకుళం అర్బన్ : కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న టిడిపి నాయకులు

ఆమదాలవలస : కమిషనర్‌కు వినతిపత్రం అందజేస్తున్న టిడిపి నాయకులు

సోంపేట : వినతిపత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే అశోక్

బూర్జ : ఎంపిడిఒకు వినతిపత్రం అందజేస్తున్న టిడిపి నాయకులు

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్: జిల్లాలో సామాజిక భద్రతలో భాగంగా ప్రభుత్వం ఇస్తున్న పింఛన్లను తక్షణమే ఇంటింటికీ వెళ్లి లబ్ధిదారులకు ఇవ్వాలని టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు పి.ఎం.జె.బాబు కోరారు. ఈ మేరకు కలెక్టరేట్‌లోని కలెక్టర్ మనజీర్ జిలానీ సమూన్‌ను ఛాంబర్‌లో కలిసి మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ వృద్ధులు, వికలాంగులు, వితంతు, చేనేత, వ్యాధిగ్రస్తులకు అందిస్తున్న సామాజిక పింఛను చెల్లింపులో జాప్యం తగదన్నారు. ఎన్నికల నిబంధనలు అమలులో భాగంగా వాలంటీర్లను వినియోగించవద్దని ఎన్నికల కమిషన్ షరతు విధించిందన్న కారణం చూపుతూ పింఛన్లు చెల్లించకపోవడం అన్యాయమన్నారు. సచివాలయ సిబ్బందితో పింఛన్లు పంపిణీ చేపట్టాలని కోరారు. జనవరి 23న బటన్ నొక్కిన ఆసరా, ఫిబ్రవరి 16న బటన్ నొక్కిన చేయూత, ఫిబ్రవరి 29న బటన్ నొక్కిన విద్యాదీవెన, మార్చి 14న బటన్ నొక్కిన ఇబిసి నేస్తం పథకాల మొత్తం రూ.13 వేల కోట్లు ప్రభుత్వ అనుకూల కాంట్రాక్టర్లకు దోచిపెట్టారని విమర్శించారు. ప్రభుత్వం చేసిన దోపిడీని కప్పిపుచ్చుకోవడానికి టిడిపిపై దుష్ప్రచారం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆయనతో పాటు టిడిపి నాయకులు బొణిగి భాస్కరరావు, లక్ష్మణరావులు ఉన్నారు.

బూర్జ: ప్రభుత్వం పంపిణీ చేస్తున్న పింఛన్‌ను ఎన్నికలు కోడ్ అమల్లో ఉండడం వలన వాలంటీర్లు పంపిణీ చేయకూడదని ఎలక్షన్ కమిషనర్ ఆదేశాలు ఉండడంతో నేరుగా సచివాలయ సిబ్బంది ఇంటింటికి వెళ్లి వృద్ధులకు, వికలాంగులకు, వితంతువులకు పింఛను అందజేయాలని టిడిపి మండల అధ్యక్షులు వావిలపల్లి సీతారాం బాబు ఆధ్వర్యంలో ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిడిఒ రవీంద్రబాబుకు వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో బూర్జ ఎంపిటిసి పోలినాయుడు, తెలుగు యువత అధ్యక్షులు జగన్నాథనాయుడు, గోపి, వారాడ రాంబాబు, స్వామినాయుడు, గిరి, ఆదినారాయణ, వెంకునాయుడు, సూరిబాబు పాల్గొన్నారు.

సోంపేట: పింఛనుదారులకు ఇళ్ల వద్దకే పింఛన్ సొమ్ము అందించేలా చర్యలు తీసుకోవాలని స్థానిక ఎమ్మెల్యే బి.అశోక్ కోరారు. మండల పరిషత్ కార్యాలయం వద్ద అధికారులకు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు సూరాడ చంద్రమోహన్, మద్దిల నాగేశ్వరరావు, శేఖర్, శ్రీను, మధు, మడ్డు రవి, ఆనంద్ పాల్గొన్నారు.

పొందూరు: సచివాలయం సిబ్బందితో ఇంటింటికి వెళ్లి పింఛన్లు పంపిణీ చేయాలని ఎంపిడిఒ సిహెచ్ సూర్యనారాయణకు టిడిపి మండల అధ్యక్షుడు చిగులపల్లి రామ్మోహన్ రావు ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో మాజీ పిఎసిఎస్ అధ్యక్షులు కూన వెంకట సత్యనారాయణ, పట్టణ అధ్యక్షులు అనకాపల్లి చిన్నరంగ, జిల్లా తెలుగు యువత ప్రధాన కార్యదర్శి బలగ శంకర్ భాస్కరరావు, పోలినాయుడు, బొడ్డేపల్లి సత్యం, అప్పలనాయుడు పాల్గొన్నారు.

నందిగాం: పింఛను ఇంటి వద్దనే అందించాలని టిడిపి మండల నాయకుల ఆధ్వర్యంలో ఎంపిడిఒ జి.శివప్రసాద్‌కు వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో మల్ల బాలకృష్ణ, పోలాకి చంద్రశేఖరరావు, కవిటి ధర్మారావు, వెండిగిరి, సింహాచలం, లోకనాథం, నరసింహులు పాల్గొన్నారు.

ఆమదాలవలస: ప్రభుత్వం అందజేస్తున్న పింఛన్లను సచివాలయ సిబ్బందితో ఇంటింటికి పంపిణీ చేయాలని టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు నూక రాజు ఎంపిడిఒ ఎస్.వాసుదేవరావును కోరారు. మండల పరిషత్ కార్యాలయంలో రాజు ఆధ్వర్యంలో సర్పంచ్‌లు ఎంపిడిఒకు వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో సర్పంచ్‌ల సంఘ అధ్యక్షుడు బొడ్డేపల్లి గౌరీపతిరావు, తమ్మినేని చంద్రశేఖర్, ఎంపిటిసి అన్నెపు భాస్కరరావు, గొండు రమణ, చేపేన సత్తిరాజు, నేటింటి జ్యోతి, బోడేపల్లి మల్లేశ్వరరావు పాల్గొన్నారు. అలాగే మున్సిపాలిటీలో పింఛన్లు పంపిణీ చేయాలని కోరుతూ మున్సిపల్ కమిషనర్ జి.రవికి టిడిపి పట్టణ అధ్యక్షుడు సంపదరావు మురళి అధ్యక్షతన వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు మొదలవలస రమేష్, బోర గోవిందరావు, తంగి గురయ్య, షేక్ మాలిక్ ఉన్నారు.

పలాస: ఇంటి వద్దే పింఛన్లు అందించేలా చర్యలు తీసుకోవాలని టిడిపి నాయకులు మున్సిపల్ కమిషనర్ టి.నాగేంద్ర కుమార్, ఎంపిడిఒ మెట్ట వైకుంఠరావుకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో పి.విఠలరావు, బడ్డ నాగరాజు, కుత్తుం లక్ష్మణకుమార్, సప్ప నవీన్ పాల్గొన్నారు.

శ్రీకాకుళం రూరల్ : స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో పిం;న్ సచివాలయ సిబ్బంది ద్వారా ఇళ్ల వద్దకే పంపిణీ చేయాలని కోరుతూ బీజేపీ, టిడిపి, జనసేన పార్టీల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి గొండు శంకర్ సిబ్బందికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో జనసేన ఇన్‌ఛార్జి కోరాడ సర్వేశ్వరరావు, మాజీ కౌన్సిలర్ పాండ్రంకి శంకర్, టిడిపి జిల్లా కోశాధికారి తిరుమల, నాగేంద్ర యాదవ్ పాల్గొన్నారు.

వజ్రపుకొత్తూరు: పింఛనుదారుల ఇంటివద్దే పింఛన్లు పంపిణీ చేయాలని టిడిపి నాయకులు కోరుతూ ఎంపిడిఒ తిరుమలరావుకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు సూరాడ మోహనరావు, ఉపాధ్యక్షులు అరసవెల్లి ఉమామహేశ్వరరావు, క్లస్టర్ ఇన్‌ఛార్జి పోతనపల్లి సాంబమూర్తి, యూనిట్ ఇన్‌ఛార్జి అంబటి రామకృష్ణ పాల్గొన్నారు.

పోలాకి : ఎంపిడిఒకు వినతిపత్రం అందజేసిన వారిలో టిడిపి మండల అధ్యక్షులు ఎం.వెంకట అప్పలనాయుడు, డోల ప్రసాదరావు, ఎన్.వెంకునాయుడు, ఎస్.నారాయణ దాసు, అప్పలరెడ్డి, రాంబాబు పాల్గొన్నారు.

ఇచ్ఛాపురం : ఇంటివద్దే పింఛను పంపిణీ చేయాలని డిడిపి నాయకులు ఎంపిడిఒ కార్యాలయ సిబ్బందికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు దక్కత ఢిల్లీరావు, దక్కత శ్రీను, లోపింటి పద్మనాభం, అదేవిధంగా మున్సిపల్ కమిషనర్‌కు టిడిపి నేతలు. కాళ్ల ధర్మారావు, నందిక జాని, కాళ్ల జయదేవ్, కాళ్ల దిలీప్‌కుమార్. లీలారాణి, కోటి, శ్రీనివాస్ సాహు, జానకిరావు కూడా వినతిపత్రం అందజేశారు.

వైసిపి ఇంటింటా ప్రచారం

ఆమదాలవలస : ప్రజలతో మాట్లాడుతున్న స్పీకర్ సీతారాం

ప్రజాశక్తి- ఆమదాలవలస

సంక్షేమ పథకాలు వైసిపితోనే సాధ్యమని స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు. మంగళవారం పట్టణంలోని 13వ వార్డు పరిధిలోని కొత్తకోటవారి వీధి, చంద్రయ్యపేట, విద్యానగర్ తదితర ప్రాంతాల్లో ఇంటింటికి వెళ్లి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి వైసిపికి మరోసారి అవకాశం ఇవ్వాలని, ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి తనను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి నాయకత్వంతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమన్నారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే సిఎంగా జగన్మోహన్‌రెడ్డి కావాలన్నారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు బొడ్డేపల్లి రమేష్ కుమార్, అల్లంశెట్టి ఉమామహేశ్వరరావు, పొడుగు శ్రీనివాసరావు, జెజె మోహనరావు, బొడ్డేపల్లి అజంతా కుమారి, దుంపల శ్యామలరావు, ఎండా విశ్వనాథం, సనపల సురేష్, బొడ్డేపల్లి రమణమూర్తి, బొడ్డేపల్లి రాజు పాల్గొన్నారు.

టెక్కలి రూరల్: సార్వత్రిక ఎన్నికల్లో వైసిపి విజయానికి కృషి చేయాలని వైసిపి టెక్కలి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి దువ్వాడ శ్రీనివాస్ పిలుపునిచ్చారు. మేజర్ పంచాయతీలో బైరవీధి, అదిఆంధ్రవీధిలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయాల్లోకి వచ్చిన నుంచి రిగ్గింగ్‌తోనే గెలుపు సాగిస్తున్న కింజరాపు కుటుంబానికి ఈ ఎన్నికల్లో ఓటమి రుచి చూపించి, తరిమికొట్టాలన్నారు. కార్యక్రమంలో జిల్లా వైసిపి మహిళా అధ్యక్షులు చింతాడ మంజు గణపతి, సర్పంచ్ గొండెలి సుజాత, ఎంపిటిసిలు కూన పార్వతి, పీత హేమలత, వాకాడ శ్రీధర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు కిల్లి అజయ్, జెసిఎస్ కన్వీనర్ సిగిలిపల్లి మోహనరావు, యువజన అధ్యక్షుడు రాంపాత్రుని మురళి, పిఎసిఎస్ అధ్యక్షుడు సత్తార్ సత్యం, పట్టణ అధ్యక్షుడు తమ్మన్నగారి కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

లావేరు: నియోజకవర్గ అభివృద్ధి కోసం మరో అవకాశం ఇచ్చి గెలిపించాలని ఎమ్మెల్యే గొర్లె కిరణ్ కుమార్ అన్నారు. తాళ్లవలసలో విజయనగరం ఎంపీ బెల్లాన చంద్రశేఖర్‌తో కలిసి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపిపి ప్రతినిధి రొక్కం బాలకృష్ణ, జెడ్‌పిటిసి ఎం.సీతంనాయుడు, జెసిఎస్ ఇన్‌ఛార్జి శ్రీనువాసరావు, సర్పంచ్ ప్రతినిధి దేశెట్టి తిరుపతిరావు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పోలాకి: వైసిపి అభ్యర్థి ధర్మాన కష్ణదాస్ తనయులు ధర్మాన కృష్ణ చైతన్య, ధర్మాన రామలింగం నాయుడు డోల, సంతలక్ష్మీపురం, సన్యాసిరాజు పేట గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి రాబోయే ఎన్నికల్లో ఎమ్మెల్యేగా కృష్ణదాస్, ఎంపీ అభ్యర్థి పేరాడ తిలక్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ కరిమి రాజేశ్వరరావు, ఎంపిపి ప్రతినిధి ముద్దాడ భైరాగి నాయుడు, వైసిపి మండల కన్వీనర్ కణితి కృష్ణారావు, సర్పంచ్ ప్రతినిధి డోల ఉదయ బాస్కరరావు పాల్గొన్నారు.

కోటబొమ్మాళి: మండలం కురుడు కాలనీ, కురుడు గ్రామంలో ఎంపిపి రోణంకి ఉమామల్లేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షుడు సత్యరాజు, పిఎసిఎస్ అధ్యక్షులు బాడాన మురళీ ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ సంపతిరావు హేమసుందరరాజు, సచివాలయ కన్వీనర్ గడ్డవలస నాగభూషణరావు, వైస్ ఎంపిపి దుక్క రోజా, మండల విప్ బొడ్డు అప్పన్న, సర్పంచ్ కోతి చిన్నారావు, ఎంపిటిసి చుక్క లోకనాథం, వైసిపి నాయకులు కవిటి రామరాజు, సింహాచలం పాల్గొన్నారు.

కొత్తూరు: మండల కేంద్రమైన కొత్తూరులో వైసిపి పాతపట్నం ఎమ్మెల్యే అభ్యర్థి రెడ్డి శాంతి తనయుడు ఓం శ్రీ కృష్ణ గాజుల వీధి, పడాలవీధి, కుమ్మరివీధిలో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ సారిపల్లి ప్రసాదరావు, పిఎసిఎస్ అధ్యక్షులు చింతాడ సూర్యనారాయణ, సర్పంచ్ నాసా బాలకృష్ణ, ఎంపిటిసి లక్ష్మి నారాయణ, జి.ఆనందరావు, తిరుపతిరావు పాల్గొన్నారు.

ఇచ్ఛాపురం : వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి పిరియా విజయకు మద్దతుగా మాజీ ఎమ్మెల్యే సాయిరాజ్ పట్టణంలోని 4,6,10 వార్డుల్లో ఇంటింటికీ వెళ్లి ప్రచారం చేపట్టారు. కార్యక్రమంలో రెడ్డిక కార్పొరేషన్ చైర్మన్ దుక్క లోకేశ్వరరెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజ్యలక్ష్మి, టౌన్ పార్టీ అధ్యక్షులు బలివాడ ప్రకాష్ పట్నాయక్, సాలిన ఢిల్లీరావు, కౌన్సిలర్ పరపతి మంజులత, ప్రత్తి అన్వేష పాల్గొన్నారు.

మండలంలోని కీర్తిపురం, పాయతారి పంచాయతీల్లో ఎంపిపి బోర పుష్ప, జెడ్‌పిటిసి నారాయణమ్మ, కె.మోహనరావు, చిట్టిబాబు, దున్న గురుమూర్తి, ఆసి పురుషోత్తంరెడ్డి వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి పిరియా విజయకు మద్దతుగా ప్రచారం చేపట్టారు.

టెక్కలి రూరల్ : ఇంటింటా ప్రచారం చేస్తున్న దువ్వాడ

లావేరు : ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే, ఎంపీ

కవిటి: సంక్షేమ పాలనకు చిరునామాగా వైసిపి ప్రభుత్వం నిలుస్తోందని ఎమ్మెల్యే అభ్యర్థి పిరియా సాయిరాజ్, ఎంపిపి ప్రతినిధి కడియాల ప్రకాష్ అన్నారు. మండలంలోని కపాసుకుద్ది పంచాయతీలో కపాసుకుద్ది, ముత్యాలపేట, కొరికానపుట్టుగ, రామ్‌నగర్ ప్రాంతాల్లో వైసిపి నేతలు మంగళవారం ప్రచారం నిర్వహించారు. గ్రామాల్లో ఇంటింటికీ తిరిగి వైసిపి ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పలువురు సర్పంచులు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

మెళియాపుట్టి : ఎమ్మెల్యే అభ్యర్థి రెడ్డి శాంతి గెలుపుకోసం వైసిపి నాయకులు రెడ్డి శ్రావణ్, ఎంపిపి ప్రతినిధి బి.ఉదయ్ కుమార్, జెడ్‌పిటిసి గూడ ఎండయ్య, పిఎసిఎస్ అధ్యక్షులు ఉర్లన బాలరాజు, వైసిపి మండల కన్వీనర్ పల్లి యోగ తదితరులు పాల్గొన్నారు.

పలాస : మండలంలోని రెంటికోట, కాంట్రాగడ గ్రామాల్లో వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి సీదిరి అప్పలరాజుకు మద్దతుగా సర్పంచ్ శాసనపురి తిరుమలరావు, పిఎసిఎస్ మాజీ అధ్యక్షులు చింతాడ మాధవరావు, సచివాలయం మండల కన్వీనర్ దువ్వాడ రవి కుమార్ ప్రచారం నిర్వహించారు.

టిడిపి విస్తృత ప్రచారం

సరుబుజ్జిలి : ప్రజలతో మాట్లాడుతున్న రవికుమార్

ప్రజాశక్తి- సరుబుజ్జిలి

సిఎం జగన్మోహన్ రెడ్డికి ప్రజలు ఇచ్చిన ఒక్కఛాన్స్‌తో రాష్ట్రం అదోగతి పాలైందని టిడిపి జిల్లా అధ్యక్షులు కూన రవికుమార్ అన్నారు. మంగళవారం మండలంలోని షలంత్రి పంచాయతీ పరిధిలోని మర్రిపాడు, బురిడివలస, సవలాపురం గ్రామాల్లో శంఖారావం కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వైసిపి పాలనలో రాష్ట్రం ఇరవై ఏళ్లు వెనక్కి వెళ్లి రాష్ట్ర అభివృద్ధి కుంటుపడిందన్నారు. రానున్న ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపి ప్రజా ప్రయోజనాల కోసం పనిచేసే టిడిపిని ఆదరించి సైకిల్ గుర్తుపై ఓటువేసి గెలిపించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి పేడాడ రామ్మోహనరావు, బిజెపి నియోజకవర్గ కన్వీనర్ పేడాడ సూరపనాయుడు, పైడి మురళీ మోహన, టిడిపి మండల అధ్యక్షులు అంబళ్ల రాంబాబు, సూర్యం, పల్లి సురేష్, సిద్దార్థ పాల్గొన్నారు.

కవిటి: మండలం కొత్త కొజ్జిరియా, పాత కొజ్జీరియా, కరాపాడు గ్రామాల్లో బాబూ ష్యూరిటీ భవిష్యత్‌కు గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బెందాళం అశోక్ భార్య నీలోత్పల గ్రామంలో ప్రతి ఇంటిని కలియతిరిగి టిడిపి, జనసేన కూటమి అధికారంలోకి వస్తే అమలు చేసే ఆరు పథకాలు వివరించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

కోటబొమ్మాళి: మండలం పెద్ద బమ్మిడిలో టిడిపి మండల అధ్యక్షుడు బోయిన రమేష్, మాజీ ఎంపిపిలు తర్ర రామకృష్ణ, విజయలక్ష్మి పూజారి శైలజలు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యేగా కింజరాపు అచ్చెన్నాయుడుకు, ఎంపీగా రామ్మోహన్ నాయుడును గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు గొండు లక్ష్మణరావు, నంబాళ శ్రీనివాస్, సాసుమంతు ఆనందరావు, బెండి అన్నపూర్ణ, బాడాన రమణమ్మ, రత్నాల కృష్ణకుమారి, కర్రి అప్పారావు పాల్గొన్నారు.

పలాస : టిడిపి హయాంలోనే ఉద్దానం ప్రాంతం అభివృద్ధి చెందిందని టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతు శిరీష అన్నారు. మండలంలోని రంగోయిలో ప్రజాగళం కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి సూపర్ సిక్స్ పథకాలతో ముద్రించిన పోస్టర్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో కుత్తం లక్ష్మణరావు, దువ్వాడ సంతోష్, సోర్ర ఢిల్లేశ్వరరావు, తామాడ వాసుదేవు, కుత్తుం రామ్‌ప్రసాద్, దున్న దేవుడు పాల్గొన్నారు.

పాలిసెట్‌కు ఉచిత కోచింగ్

ప్రజాశక్తి- ఎచ్చెర్ల

పాలిసెట్ 2024కు ఉచిత కోచింగ్ అందజేసి స్టడీ మెటీరియల్ అందజేయనున్నట్లు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఇన్‌ఛార్జి ప్రిన్సిపాల్ గురుగుబెల్లి దామోదరరావు, పాలిసెట్ జిల్లా కన్వీనర్ పి.యుగంధరరావు తెలిపారు. శ్రీకాకుళం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో మంగళవారం వివరాలు వెల్లడించారు. పాలిసెట్ పరీక్ష ఈ నెల 27న నిర్వహించనున్నట్లు చెప్పారు. ఈనెల 5లోగా దరఖాస్తులు స్వీకరణ ముగుస్తుందన్నారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరణ కొనసాగుతుందని, శ్రీకాకుళం, టెక్కలి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలల్లో సహాయ కేంద్రాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఆధార్ కార్డు, 10వ తరగతి హాల్ టికెట్ ఆధారంగా దరఖాస్తులు చేసుకోవాలన్నారు. పూర్తి వివరాలకు 9912342008 నెంబర్‌ను సంప్రదించాలన్నారు.

యాంత్రీకరణతో అధిక దిగుబడులు

ప్రజాశక్తి- ఆమదాలవలస

యాంత్రికరణతో వరిసాగులో అధిక దిగుబడులు సాధించవచ్చునని కృషి విజ్ఞాన కేంద్రం కో-ఆర్డినేటర్ డాక్టర్ కె.భాగ్యలక్ష్మి అన్నారు. మంగళవారం కృషివిజ్ఞాన కేంద్రంలో ఆత్మ సౌజన్యంతో వ్యవసాయ యాంత్రీకరణపై శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వరిసాగులో యాంత్రికరణ, ఇతర పంటల్లో యాంత్రీకరణపై యువ రైతులకు శిక్షణ ఇచ్చారు. సస్యసేద్య శాస్త్రవేత్త డాక్టర్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ నేల తయారీ యంత్రాలు, విత్తనం, ఎరువు ఒకేసారి వేసే యంత్రాలపై వివరించారు. అగ్రికల్చరల్ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.వెంకటరావు మాట్లాడుతూ వ్యవసాయంలో ఉపయోగాలపై రైతులకు వివరించారు. వరి నాట్లు నేల యంత్రం ఉపయోగాలు, ఇతర యంత్రాల ఉపయోగాలను విస్తరణఫ శాస్త్రవేత్త డాక్టర్ ఎస్.నీలవేణి తెలియజేస్తూ ట్రే ఫిల్లింగ్ చేయటాన్ని నైపుణ్యత కలిగిన రైతులతో సాధన చేయించారు. అదేవిధంగా డ్రోన్ సహాయంతో వ్యవసాయ మందుల పిచికారిని సస్యరక్షణ శాస్త్రవేత్త డాక్టర్ ఎస్.అనూష తెలిపారు. కార్యక్రమంలో పలువురు రైతులు పాల్గొన్నారు.

యాంత్రీకరణపై రైతులకు వివరిస్తున్న శాస్త్రవేత్త నీలవేణి

దరఖాస్తులకు ఆహ్వానం

ప్రజాశక్తి- రణస్థలం

మండలంలోని కొండములగాం మోడల్ స్కూల్‌లో 2024- 25 విద్యా సంవత్సరంలో ఇంటర్ ప్రథమ సంవత్సరం ప్రవేశాలకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ పి.శ్రీధర్ ప్రకటనలో తెలిపారు. ఎంపిసి, బైపిసి, ఎంఇసి, సిఇసి గ్రూపుల్లో ప్రవేశాలకు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలల్లో పదో తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులు మాత్రమే అర్హులన్నారు. ఈ నెల 22లోపు https://apms.apcfss.in, https://cse.ap.gov.in వెబ్‌సైట్ల ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చునన్నారు. ఒసి, బిసి, ఇడబ్ల్యుఎస్ విద్యార్థులు రూ.200, ఎస్‌సి, ఎస్‌టి విద్యార్థులు రూ.150 చొప్పన ఫీజు చెల్లించాల్సి ఉంటుందన్నారు.

చలివేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి- బూర్జ

మండలం అప్పలపేట పంచాయతీ పరిధిలో మంగళవారం శ్రీరామ యూత్, నాయుడు పైప్స్ ఆధ్వర్యంలో ఉచితంగా మజ్జిగ పంపిణీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత మూడు రోజులుగా వడగాల్పులతో తీవ్రమైన ఎండలు ఉండడంతో పాలకొండ- శ్రీకాకుళం ప్రధాన రహదారిపై ఈ మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ కెవిఎస్ రాజు, దేవాది శ్రీనివాసరావు, పైల రమణమూర్తి, లక్ష్మణ్ నాయుడు, యువకులు పాల్గొన్నారు.


సిబ్బందితో మాట్లాడుతున్న ఎంపిడిఒ శ్రీనివాస్‌రెడ్డి

పక్కాగా పింఛన్ల పంపిణీ

ప్రజాశక్తి- కవిటి

పింఛన్ల పంపిణీ పక్కా చేపట్టాలని ఎంపిడిఒ శ్రీనివాసరెడ్డి సచివాలయం సిబ్బందికి ఆదేశించారు. మండలంలోని జగతి సచివాలయాన్ని మంగళవారం సందర్శించారు. సిబ్బందితో సమావేశమై పలు సూచనలు అందించారు. ముఖ్యంగా పింఛన్ల పంపిణీ సమయంలో సచివాలయం వద్ద ఎటువంటి అసౌకర్యం కలుగకుండా చూసుకోవాలని, లబ్ధిదారులకు పూర్తిస్థాయిలో సంతృప్తికరంగా పంపిణీ చేయాలని ఆదేశించారు. అదే విధంగా వేసవి వేడి గాలుల తీవ్రత ఎక్కువగా ఉందని, చలివేంద్రాలు పక్కాగా నిర్వహించాలని సూచించారు. కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

'శాసనం' అభివృద్ధి ఎక్కడ?

ప్రజాశక్తి- పలాస

మండలంలోని శాసనం గ్రామానికి చేసిన అభివృద్ధి ఏమిటో చెప్పాలని టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతు శిరీషను వైసిపి యువజన నాయకుడు రాకేష్‌రెడ్డి ప్రశ్నించారు. ఈ మేరకు స్వగ్రామంలో మంగళవారం విలేకరులతో మాట్లాడారు. శిరీష టిడిపి కార్యకర్తలకే మళ్లి కండువాలు వేసి ప్రగల్బాలు పలుకుతున్నారని వ్యాఖ్యానించారు. శాసనంలో ఒకే కుటుంబానికి చెందిన వారి బంధువులు 60 మంది మాత్రమే ఉన్నారని, వారినే మళ్లిమళ్లి కండువాలు వేసి రెన్యువల్ చేస్తున్నారని అన్నారు. శాసనంలో ఇటీవల సమావేశం పెట్టి నన్ను రౌడీషీటర్ అని శిరీష సంబోధించడం బాధాకరమన్నారు. తనపై రౌడీషీటర్ ఉందని నిరూపించగలరా? అని ప్రశ్నించారు. రోడ్లు కాలువలు, తాగునీటి సమస్య వంటి పనులు చేపట్టారన్నారు.

మాట తీరు మార్చుకోవాలి

ప్రజాశక్తి- సరుబుజ్జిలి

మాజీ విప్ కూన రవికుమార్ స్పీకర్ పట్ల వాడుతున్న భాష మాట తీరును మార్చుకోకుంటే గ్రామాల్లో తిరగనివ్వమని జిల్లా బిసిసెల్ డైరెక్టర్ మూడడ్ల రమణ హెచ్చరించారు. మంగళవారం సరుబుజ్జిలి మండల కేంద్రంలో వైసిపి కార్యాలయంలో మండల ప్రత్యేక ఆహ్వానితులు కెవిజి సత్యనారాయణ, జెడ్‌పిటిసి సురవరపు నాగేశ్వరరావు, పేడాడ చిరంజీవితో కలిసి విలేకరులతో మాట్లాడారు. స్పీకర్ తమ్మినేని సీతారాంను అవినీతిపరుడని అసభ్య పదజాలంతో దూషించడం తమను బాధిస్తుందన్నారు. ఇకనైనా అటువంటి మాటలను కట్టిపెట్టి అభివృద్ధిపై మాట్లాడాలన్నారు. సమావేశంలో వైసిపి మండల పార్టీ అధ్యక్షుడు బెవర మల్లేశ్వరరావు, బాన్న రాము, జీవి శివానందమూర్తి, అత్తులూరి రవికాంత్, కె.చంద్రశేఖర్ పాల్గొన్నారు.

భూములను స్వాధీనం చేసుకోవాలి

ప్రజాశక్తి- పలాస

మండలం కంబిరిగాం భూస్వామి చౌదరి కుటుంబీకులకు చెందిన ల్యాండ్ సిలింగ్‌కు సంబంధించి కోర్టు తీర్పు ప్రకారం మిగుల భూములను ప్రభుత్వానికి అప్పగించాల్సి ఉన్నా వాటిని ప్రభుత్వానికి అప్పగించకుండా భూములను అన్యకాంతం చేస్తున్నారని, తక్షణమే ప్రభుత్వం స్పందించి మిగుల భూములను స్వాధీనం చేసుకోవాలని గ్రామస్తులు ప్రకటనలో కోరారు. ఈ సందర్భంగా సిపాయి భాస్కరరావు, పాడి దాసు, అగురు రాజారావు, అగురు సావిత్రి, కొలికాన మరిడమ్మ, కొలికాన పోలారావు మాట్లాడుతూ ఇప్పటికే చాలా భూములను విక్రయించారని, తరతరాలుగా వంశపారంపర్యంగా తాము సాగు చేస్తున్న అనుభవంలో గల భూములను కూడా భూస్వాములు అన్యక్రాంతం చేస్తున్నారని ఆరోపించారు.

ఇంటింటా గాంధీ ప్రచారం

ఆమదాలవలస: పురపాలక సంఘంలో అభివృద్ధి ఎక్కడ జరిగిందో చెప్పాలని స్వతంత్ర అభ్యర్థి సువ్వారి గాంధీ పాలకులను ప్రశ్నించారు. మంగళవారం పురపాలక సంఘంలోని 14వ వార్డు పరిధిలోని ఐజె నాయుడు కాలనీలో ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పురపాలక సంఘం గడచిన పదేళ్లుగా ఎటువంటి అభివృద్ధికి నోచుకోలేదన్నారు. ఇప్పటికైనా ప్రజలు ఆలోచించి అవినీతి నాయకులకు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో అన్నెపు తిరుమలరావు, సంజయ్, రాజశేఖర్, డి.వాసు, రామకృష్ణ, గోవింద పాల్గొన్నారు.

బూర్జ: మండలం కాలపర్తి పంచాయతీలో స్వతంత్ర అభ్యర్థి సువ్వారి గాంధీని గెలపించాలని సువ్వారి సత్యనారాయణ (ఢిల్లీ) మంగళవారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో గడిచిన పదేళ్లుగా అభివృద్ధి లేదని, ఆ రెండు కుటుంబాలే అభివృద్ధి చెందుతున్నాయని, ప్రతిఒక్కరు ఆలోచించాలన్నారు. కార్యక్రమంలో ఆదినారాయణ, మోహనరావు, హరికృష్ణ, రామారావు పాల్గొన్నారు.